neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 21 మంగళవారం, ఏప్రిల్ 2026

## ప్రజాహిత చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సిమెంట్ బెంచీలు పంపిణీ

**ముమ్మిడివరం, ఏప్రిల్ 20, నీలగిరి వార్త ప్రతినిధి**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలోని కాశివారు తూము సెంటర్, సోమిదేవరపాలెం గ్రామం మరియు కొమానపల్లి పెదపేట గ్రామంలో కూర్చునే సిమెంట్ బెంచీలను ప్రజాహిత చారిట బుల్ ట్రస్ట్ ద్వారా సుమారుగా 30 వేల రూపా యల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారని, ఆయా గ్రామస్తులు అడిగిన మీదట ప్రజాహిత చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎస్ ఎన్ మునేశ్వరరావు వెంటనే బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ స్తులు ట్రస్ట్ చైర్మన్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అందరికీ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యం

**నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతామని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. సోమవారం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని బి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని రాణించాలని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి ఆనందం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, తెదేపా, భాజపా నాయకులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ: సేవా గుణాన్ని చాటుకున్న నీల రవీందర్

**షాద్ నగర్, ఏప్రిల్ 20:**

ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ పేర్కొన్నారు. అక్షయ తృతీయ మరియు బసవ జయంతి పర్వదినాలను పురస్కరించుకుని, షాద్ నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కొనసాగుతున్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆర్థిక సహకారం అందించి మజ్జిగ వితరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గందే సురేష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని, నీల రవీందర్ వంటి వారు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం హర్షణీయమని కొనియాడారు.

**క్లబ్ బాధ్యుల ఆధ్వర్యంలో క్రమశిక్షణతో నిర్వహణ:**

వాసవి క్లబ్ షాద్ నగర్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ గా జవాద యశ్వంత్ రాజ్ మరియు కోశాధికారి సోమ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో జరిగింది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, వాహనదారులకు పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ చేశారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఫరూక్ నగర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్ పర్సన్ కల్వ మాణిక్యం, మాజీ అధ్యక్షులు అనుమారీ మురళీధర్, డిస్ట్రిక్ట్ మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్ గడ్డం



ఆంజనేయులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో శివ కరుణాకర్, గుండ్ల ప్రకాష్, మంచిని రవి, నక్క నరసింహులు తదితరులు పాల్గొని పంపిణీలో పాలుపంచుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో వాసవి క్లబ్ చేస్తున్న ఈ కృషిని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అభినందిస్తున్నారు.

## మహిళల పట్ల బిజెపి కి చిత్త శుద్ధిలేదు.రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బేగ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మహిళల పట్ల, మహిళ రిజర్వేషన్ పట్ల బీజేపీ కి, ప్రధాన మంత్రి మోదీ కి చిత్తశుద్ధి లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బేగ్ అన్నారు. సోమవారం సాయంత్రం కొవ్వూరు మండలం కాపవరం ఆమె స్వగృహంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్జహ బేగ్ మాట్లాడుతూ 2023 లో మహిళలకు 33% రిజర్వేషన్ అని చెప్పిన మోధీ, లోక్ సభ ఆమోదం పొంది, రాష్ట్రపతి ఆమోదం పొంది, గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత 2024లో మహిళా రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు కు, డి లిమిటేషన్ బిల్లు ను లింక్ చేస్తూ, మహిళా బిల్లు పాస్ అవ్వాలంటే డీ లిమిటేషన్ కూడా జరగాలి అని ఏ విధంగా ముడిపెట్టి మహిళా బిల్లును తీసుకొస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజకీయం తెలిసిన వారికైనా, ప్రజాప్రతినిధులుగా ఉన్న వాళ్ళందరికీ తెలుసు లోక్ సభలో 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు జరగాలంటే 2/3 మద్దతు అనేది ఉండాలని, అంటే విపక్షాలు సైతం బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్నారు. మహిళలకి మీరు 33% రిజర్వేషన్ అమలు చేయాలనుకున్నప్పుడు డిలిమిటేషన్ కు ఎందుకు లింక్ పెడుతున్నారని ప్రశ్నించారు. దేశంలో ఎన్డీఎ ప్రభుత్వం నడుస్తుంది అంటే దానికి ముఖ్య కారణం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ గురించి, మహిళా హక్కుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో మహిళలైనా ఆయన కూతుళ్లకు స్థానం లేదని, ఆయన కుమార్తె దగ్గుబాటి పురంధరేశ్వరి ని కేంద్రం లో పదేళ్లపాటు మంత్రి పదవిని ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతారు ఈ దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి నుంచి మొదలుపెట్టి గ్రామాల్లో వార్డు నెంబర్ల




వరకు మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాధాన్యతను కల్పించింది ఒక కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. వైసిపి నాయకులు కాసు మహేష్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మా పార్టీ అధ్యక్షురాలు గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు చౌటపల్లి జ్యోతి, బండి దుర్గ, సిహెచ్ మణి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

మల్కాజ్గిరి మీడియా కన్వీనర్ శ్రీ గుండా నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో, నూతన బాడీ సభ్యులుగా ఎన్నికైన వారికి హృదయపూర్వక అభినందనలు.నూతన కార్యవర్గ సభ్యులు:అధ్యక్షులు: నందూరి హరీషఉపాధ్యక్షులు: ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి: సన్నీజాయింట్ కార్యదర్శి: జనార్ధన్ కోశాధికారి: విజయ్‌డియో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతూ, వారి ఆశయాలను నెరవేరుస్తూ.. అసోసియేషన్‌ను విజయపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాము.






## మియాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై టి ఆర్ పి నాయకుల ఫిర్యాదు

**మియాపూర్ నీలగిరి వార్త..**

రంగారెడ్డి జిల్లాలోని మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తీవ్రంగా స్పందిస్తూ సంబంధిత






అధికారులకు ఫిర్యాదు అందజేశారు.సోమవారం రోజు టి ఆర్ పి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి, జిల్లా మీడియా ఇంచార్జ్ ప్రశాంత్ నేత తదితరులు ప్రజావాణి మరియు శేర్లింగంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో కంప్లైంట్ లెటర్ సమర్పించారు.ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం, మక్త మహబూబ్‌పేట్ జనప్రియ వెస్ట్ సిటీ పరిధిలోని సర్వే నంబర్లు 12, 16, 17లో 2001 లో వెంచర్ వేసి సర్వే నంబర్ 44 ని కూడా ఆక్రమించి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని, అలాగే సంబంధిత సర్వే నంబర్ 44 హద్దులను గుర్తించి బౌండరీ ఫిక్స్ చేయాలని కోరారు.అదేవిధంగా మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీలో సెల్లార్ అనుమతులు లేకుండా అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఈ భవనాలను తక్షణమే పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా టి ఆర్ పి నాయకులు మాట్లాడుతూ పది కుటుంబాలు నివసించే అపార్ట్ మెంట్ల లో అదనపు అంతస్తుల ప్రజలకు, నీటి , డ్రైనేజీ, ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను అరికట్టాలని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కుల కోసం టి ఆర్ పి పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## కరీంనగర్‌లో ఘనంగా కార్తికేయ జువెలరీస్ ప్రారంభోత్సవం.

**కరీంనగర్ ఏప్రిల్ 20నీలగిరి వార్త ప్రతినిధి**

కరీంనగర్ నగరంలోని అజ్మత్పుర, ఎస్ బి ఐ బ్యాంక్ టవర్ సర్కిల్ బ్రాంచ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ జువెలరీస్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి అనంతరం ఆయన షోరూమ్‌లోని నూతన ఆభరణాల కలెక్షన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ (కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి),కొలగాని శ్రీనివాస్ (నగర మేయర్), యాదగిరి సునీల్ రావు (రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఢ డిప్యూటీ మేయర్)స్థానిక బీజేపీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశాసాగుత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ లో పేలుడు







**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం పంగిడి గ్రామంలో ఉన్న రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ లో ట్యాంకర్ పేలడంతో బారీ శబ్దంతో పాటు, పెద్దఎత్తున పొగ కమ్ము కోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గ్యాస్ నిల్వ ఉంచే ట్యాంకర్ పైన ఉన్న మెంబర్ ఇన్ కాలి ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తుంది. దట్టమైన పొగలు ఆ ప్రాంతమంతా వ్యాపించడంతో ప్లాంట్ సమీపంలో ఉన్న ప్రజలు బయాందోళంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన రిలయన్స్ సిబ్బంది మంటలు అదుపు చేసి పెను ప్రమాదం జరగకుండా కాపాడారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న కొవ్వూరు తహసిల్దార్ దుర్గాప్రసాద్, కొవ్వూరురూరల్ సీఐ విజయబాబు ఎస్ఐ శ్రీహరి , ఫైర్ ఆఫీసర్ వేణు సిబ్బంది అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపుచేశారు. ప్రమాదం జరగడంతో అక్కడికి చేరుకున్న ప్రజలు ఆందోళన చేపట్టారు. అయితే ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద స్థలాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు. అక్కడ ఆందోళన చెందుతున్న ప్రజలతో మాట్లాడి దైర్యం చెప్పారు. సంఘటన వివరాలను ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రమాద పరిస్థితులను నిపుణులతో దర్యాప్తు చేయించడం జరుగుతుందని అన్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్న రెవెన్యూ, ఫైర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. తహసిల్దార్ దుర్గాప్రసాద్ అక్కడికి చేరుకున్న స్థానికులతో మాట్లాడి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని సర్దిచెప్పారు. ఈ ప్లాంట్ లో గడ్డి, పశు వుల పేడ నుంచి కంప్రెస్డ్ బయోగ్యాస్ తీస్తారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఈ బయోగ్యాస్ పరిశ్రమకి కి ఎటువంటి సేఫ్టీ లేదని ఫైర్ కు సంబంధించి సరైన సేఫ్టీ లేదని ఎవరికైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ లేదని ఈ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు నిరసన తెలియజేశారు అంత పెద్ద బయో గ్లాస్ ప్లాంట్ కు పెద్ద నీటి నిల్వకు సంబంధించిన చెరువు ఉండాల్సి ఉండగా ప్రమాదం జరిగినప్పుడు చిన్న నీటి టాంకర్లతో మంటలు అదుపు చేయటం నిబంధనలకు పాటించట్లేదని అర్థమవుతుంది. జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి టివి రామారావు, ఏం సి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, కూటమి నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం గా క్షేమంగా ఉండాలని కోరుతూ ఐ. పంగిడి గ్రామంలో స్వయశీభూ శివలయంలో కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్ శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలుచేయించారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురై హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని జనసేన పార్టీ బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయుఆరోగ్యాలతో ఉండాలని స్వయశీభూ శివాలయం ప్రత్యేక అభిషేకాలు పూజలు జరిపించామని తెలియజేశారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రాణాలను పనంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించే నిజమైన వీరులు అగ్నిమాపక సిబ్బంది అని, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయం నందు అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విపత్తు సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలకు అవగాహన అవసరమని ఆసుపత్రి పాఠశాల పరిశ్రమలు గ్రామాలలో జరిగే అగ్ని ప్రమాదాలు నివారించి ప్రాణ ఆస్తి నష్టాన్ని కలగకుండా ప్రాణాలకు త్యాగించి పని చేసే శాఖ అగ్నిమాపక సిబ్బందిని అన్నారు. అగ్రిమాపక అధికారులు సూచించిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలను రక్షించడంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. కుమారదేవం గురుకుల బాలికల కొవ్వూరు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరస క్విజ్ డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి వచ్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఫైర్ ఆఫీసర్ వేణు బహుమతులను అందజేశారు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణుకు ఫైర్ సిబ్బందికు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, కొవ్వూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, సురపనేని చిన్ని, దాయన రామకృష్ణ, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్, జి నరేష్ విద్యార్థులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరుబడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కొవ్వూరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు,అన్నా క్యాంటీన్ వద్ద కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆనందోత్సవాలు మధ్య కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శు భాకాంక్షలు తెలిపిన ఈ సందర్భంగా నారా భువనేశ్వరి సహకారంతో సోమవారం అన్న క్యాంటీన్ లో పేదలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ
పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం రూ.5 కి అన్న క్యాంటీన్స్ ఏర్పాటు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్స్ పనిచేస్తూ రోజుకు సుమారు 2.72 లక్షల మందికి కడుపు నింపుతుందన్నారు. మూడు పూటల భోజనానికి రూ.75 ఖర్చు కాగా, ప్రజల నుంచి కేవలం రూ.15 మాత్రమే తీసుకుని మిగతా మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తోందనీ ,ప్రతి క్యాంటీన్‌లో రోజుకు సగటున 1000 మందికి భోజనం అందుతోంది.అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో రుచికరమైన, పౌష్టికాహారం అందిస్తున్నారు. పేదలు, కూలీలు, కార్మికులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంది. సమాజంలో సమానత్వం పెంచే మంచి కార్యక్రమంగా ఇది నిలుస్తోంది. రోజుకు ఆహారానికి రూ.17, మధ్యాహ్నం రాత్రి భోజనాలకు ప్లేటుకు రూ.29 ఖర్చు అవుతోంది. మూడు పూటలు ఒక్కో భోజనానికి అయ్యే ఖర్చు రూ.75 కాగా రూ.15 మాత్రమే వసూలు చేసి రూ.60 ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఎఫ్రాయిము గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ బిషప్ గెడ్డం విలియమ్స్ బిషప్ మనస్సే బాబు మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొవ్వ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు, కంటమణి రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కొవ్వూరు నియోజకవర్గం జనసేనా ఇంచార్జ్ టీవీ రామారావు, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకటరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్జీలు రామకృష్ణ, దాయన రామకృష్ణ, మద్దిపట్ల సురేష్, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

## ఎమ్మిగనూరు టు మంత్రాలయం నేషనల్ హైవే 67 పై యాక్సిడెంట్లను అరికట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.



**కర్నూలు జిల్లా ఏప్రిల్20 నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండల పరిధిలో గల చిలకలడోన గ్రామ సమీపంలో ఏప్రిల్ 16 వ తేదీన మంత్రాలయం కు దర్శనానికి వెళుతున్న అశోక్ లైలాండ్ వాహనం అటుగా ఎదురుగాలి వస్తున్న సిమెంట్ లోడ్ ట్యాంకర్ వాహనంను వేగంగా గుద్దడం తో అక్కడిక్కడే ఐదు మంది చనిపోవడం జరిగింది.మిగతా వారిని 108 అంబులెన్స్ ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా ముగ్గురు చనిపోవడం జరిగింది.మిగతా వారినీ మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళడం జరిగింది.చికిత్స పొందుతూ ఒకరు మరణించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూలి చిలకలడోన గ్రామ సమీపంలో టర్నింగ్లో నేషనల్ హైవే రూల్స్ ప్రకారం టర్నింగ్స్ దగ్గర, మరియు ఎక్కువగా యాక్సిడెంట్ జరిగే స్థలం లేదా రోడ్డుపైన ఏలాంటి సిగ్నల్స్ గాని రేడియం స్టిక్కర్స్ గాని చిన్నవి స్పీడ్ బ్రేకర్స్ గానీ ఎటువంటివి ఏర్పాటు చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయనీ అమాయకమైన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని కనుక నేషనల్ హైవే వారు డబ్బు పైన వ్యామోహంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# ఐ పంగిడి గ్రామంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని జొన్న బాలకృష్ణ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు సందర్భంగా కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ నియోజవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జడ్పీ హైస్కూల్ కోఆప్షన్ సభ్యులు జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి శు భాకాంక్షలు తెలియజేసారు. నారా చంద్రబాబు నాయుడు జన్మ దినాన్ని పురస్కరించుకుని, ఆయనకి మరింత ఆయురారోగ్య లను ప్రసాదించాలని కోరుతూ, పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిచర్ల సురేష్ ముప్పిడి కుమారస్వామి బెజవాడ శివ కామన సాయి కోమటి హేమకృష్ణ ముప్పిడి భాస్కరరావు బెజవాడ శ్రీను మిద్దె చిన్న జనసేన నాయకులు పెరుగు శివ పిట్ట మధుసూదన్ రావు జంపా దుర్గారావు చౌదరి మనెల్లి పెంటయ్య కొనకల్ల ప్రసాద్ మారిశెట్టి శ్రీను జట్టు సత్యనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గౌలి దొడ్డి, కేశవనగర్ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి లో వినతి పత్రం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ సమస్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా గుర్తించబడింది. ఈ కారణంగా రాత్రి వేళల్లో వీధుల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ, మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులు భద్రతాపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివాసితులు వివరించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ ఈరోజు జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై డిప్యూటీ కమిషనర్ , డివిజనల్ ఇంజినీర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సమస్య తీవ్రతను వివరంగా తెలియజేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే చర్యలు తీసుకుని అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి, సంబంధిత విభాగంతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే అవసరమైన సాంకేతిక పరిశీలనలు నిర్వహించి తగిన విధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్గుపల్లి పరమేష్, రవి కుమార్, అరుణ్, సైనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్

**ప్రజలకు 6. గ్యారంటీల ఆశ చూపి పీఠం దక్కించుకున్న రేవంత్ రెడ్డి**

**వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది**

**ప్రభుత్వ ఉద్యోగుల ప్రజా సమస్యలపై మండల ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత**

**బి ఆర్ ఎస్ పార్టీ మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్. నాగేందర్ గౌడ్**

**నవాబుపేట్ మండల అధ్యక్షులు. అంతమొల్ల దయాకర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో ను కలిసి వినతి పత్రం అందజేసిన మండల నాయకులు అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అబద్ధాలు చెప్పి కోట్లు వేయించుకొని గద్దెక్కిందని ఎక్కినప్పటి నుండి ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను సక్రమంగా నిర్వహించలేక అబద్ధాలు చెబుతూ కాలం వెళ్ళదిస్తుందని అన్నారు అదేవిధంగా తీసుకువచ్చి 420 జూటా మాటలు చెబుతున్నారని ఎటు చూసినా ప్రజలు కరువు వెళ్లదీస్తున్నారని తెలియజేశారు ప్రజల్లోకి వెళితే ఇంత దరిద్రమైన పాలన ఎక్కడ చూడలేమని వాపోతున్నారు రైతులకు రైతు భరోసా లేదు నిరుద్యోగులకు మృతి లేదు. ఆడపిల్లలకు 2500 లేవు వృద్ధులకు 4000 పింఛను లేదు నీటి ప్రాజెక్టులకు పైసలు లేవు చిన్న కార్మికులకు జీతాలు లేవు విద్యార్థులకు రియంబర్స్ లేదు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు రాష్ట్రానికి పెట్టుబడులు లేవు అభివృద్ధికి ఆలోచన లేదు ఇంత దరిద్రమైన ప్రభుత్వం నడిపించడంలో రేవంత్ రెడ్డికి సాధ్యమని ఎద్దేవా చేశారు గత పది సంవత్సరాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు అడగకముందే వరాలు ఇవ్వడంలో ప్రభుత్వం పని చేసిందని తెలియజేశారు. నవాబుపేట్ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆర్ గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వాటికి చట్టబద్ధత కల్పించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ క్రమంలో మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి కాంగ్రెస్పై విమర్శలు చేశాడు రైతు భరోసా రైతులకు ఎకరాకు 15000 ఏడాది కవులు రైతులకు 12000 వరి పంటకు 5000 బోనస్ ఇస్తామని అబద్ధాలు చెప్పారని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి ఇంటి స్థలము అదేవిధంగా ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం ఇస్తామని ఇవ్వలేదు యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు తెలంగాణ ఇంటరెస్ట్ స్కూల్లో ఏర్పాటు చేస్తామని అబద్ధాలతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడం జరిగిందని తెలిపారు ప్రైవేట్ మెంబర్ బిల్లు ఈ ఆరు గ్యారెంటీ ల కేవలం మాటలకే పరిమితమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజు ఆర్ గ్యారంటీల దసరాలపై సంతకం చేశారని ఇప్పుడు వాటికి అమల్లో జాపం జరుగుతుందని తెలియజేశారు ఈ హామీలు చట్టబద్ధత వస్తే ప్రజలకు రావలసిన ప్రజలు నేరుగా వారి ఖాతాలో పడతాయని ఆలస్యమైతే కోర్టు ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల పురుషోత్తం చారి, నవాబుపేట మండల గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, ముఖ్య సలహాదారుడు ముకుంద రెడ్డి, ఎక్మామిడి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సర్వర్, సాజిద్, తహర్ పాషా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# లింగంపల్లి గ్రామంలో మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్**

**ఉప సర్పంచ్ ప్రవీణ కుమార్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవపేట్ మండలం పరిధిలోని లింగంపల్లి గ్రామంలో గచ్చిబౌలి వారి మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో థైరాయిడ్. బీపీ షుగర్ మోకాళ్ల నొప్పులకు ఒళ్ళు నొప్పులకు సంబంధించి టెస్టులు చేసి తగిన మందులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు అదేవిధంగా గ్రామంలో యువత కూడా మత్తు అలవాట్లకు అలవాటు పడి హాస్పటల్ పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ఉండాలన్నారు వేసవికాలంలో బయటకు వెళ్లే ప్రతి ఒక్కరు గొడుగు లేదా టవల్ లాంటివి తల పైన వేసుకుని వెళ్లాలన్న లేనిపోని అనారోగ్యాల పాలవుతే ఇబ్బందులు గురవుతారని తెలిపారు గ్రామంలో ఎక్కువగా షుగర్ బీపీ ఉన్న వ్యక్తులు చాలా ఉన్నారని ఇప్పటికే 150 మందికి ఓపి చూడడం జరిగిందని డాక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ మెంబర్ మాధవి శంకర్ గౌడ్, కుల సంఘం అధ్యక్షులు జి మల్లేశం, భరతమాత అధ్యక్షులు, జి. శ్రీశైలం, ఊరడి మహిపాల్, కండ్లపల్లి శ్రీశైలం, బిజెపి రాములు, తలారి జంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



# మధురానగర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**చొప్పదండి ని.వ గంగాధర ఏప్రిల్ 20, నీలగిరి వార్త**

కరీంనగర్ గంగాదర మండలం మధుర్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్కాపురం రాజేశం గౌడ్, జిల్లా నాయకులు వైద్య భూపతి దాసరి నర్సయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మండే ఎండల్లో కార్మికులకు అండగా రాజీవ్ నగర్ పంచాయతీ

**ఉపాధి హామీ కార్మికులకు బిస్కెట్లు, మజ్జిగ, తాగునీటి పంపిణీ -- వడదెబ్బ నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు**

**నీలగిరి వార్త**

మండుతున్న ఎండలను లెక్కచేయకుండా కష్టపడుతున్న ఉపాధి హామీ కార్మికులకు రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ అండగా నిలిచింది. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కార్మికులకు సర్పంచ్ మామిడాల లలిత--రాజేశం ఆధ్వర్యంలో బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, తాగునీటిని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో కార్మికులు వడదెబ్బకు గురికాకుండా తరచూ నీరు, మజ్జిగ తీసుకుంటూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన చోట విశ్రాంతి తీసుకోవాలని కూడా చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం కార్మికుల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉందని, వేడికాలంలో పని సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాపర్తి సుభాష్, పంచాయతీ కార్యదర్శి రమతో పాటు సిబ్బంది పాల్గొని కార్మికులకు సహకరించారు.

# డబుల్ బెడ్‌రూమ్ షాపుల వేలంపై హైకోర్టు ఆగ్రహం!

**ప్రభుత్వానికి షాపులమ్మే హక్కు ఎక్కడిది**

**అధికారులను ప్రశ్నించిన హైకోర్టు.**

**షాపుల వేలంపై 'డిగ్నిటీ హౌసింగ్' జేఏసీ న్యాయపోరాటం.**

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

హైదరాబాద్‌లోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల్లో ఉన్న వాణిజ్య షాపుల వేలం వివాదం ఇప్పుడు హైకోర్టుకు చేరింది. నివాసితుల కమిటీలను సంప్రదించకుండానే ప్రభుత్వం ఏకపక్షంగా షాపులను వేలం వేయడాన్ని జేఏసీ తప్పుబట్టింది. "అసలు ఈ షాపులను విక్రయించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది?" అని హైకోర్టు అధికారులను సూటిగా ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ నెలకు వాయిదా వేసింది.?తమ హక్కుల కోసం చట్టపరమైన పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు.






# కొత్త గూడలో స్కైలాబన్ షాప్ ప్రారంభోత్సవం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొత్తగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్కైలాబన్" షాప్ ను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పదిమంది యువతకు ఉపాధి కల్పించినందుకు నిర్వాహకులను అభినందించారు. యాజమానులు అస్లాం ఖాన్ , అక్రమ్ ఖాన్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తు వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.



# మున్నూరు కాపులను నాలుగో స్థానంల చూపించడాన్ని ఖండిస్తున్నాం

**చొప్పదండి నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కన్వీనర్ మడ్లపెల్లి శ్రీనివాస్**

**నీలగిరి వార్త**

రాష్ట్రంలోని మున్నూరు కాపులను ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన సర్వేలో బీసీలలో నాలుగో స్థానం చూపించడాన్ని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్ ఖండించారు. కుల గణన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వం అధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులను నాలుగవ స్థానంలో చూపించడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం చేసిన సర్వేలో మున్నూరు కాపులను మొదటి స్థానంలో చూపించారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులను కావాలనే తక్కువ జనాభా చూపిస్తుందని అన్నారు. అంతేగాక ఈ ప్రభుత్వం మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించకుండా ఉన్నది ఈ ప్రభుత్వం మాత్రమే అని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మళ్లీ కులగనన సర్వే చేపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంత్రివర్గంలో మున్నూరు కాపులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులు మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్, వార్డు సభ్యులు గంటకిషన్, దొడ్ల ఎల్లారెడ్డి, నాయకులు గంట రమేష్, గంట హరీష్, రాంశెట్టి తిరుపతి,పులిచెర్ల లక్ష్మీనరసయ్య,గంట లచ్చయ్య, దేశెట్టి మల్లారెడ్డి, దేశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం

## మరమ్మతుల అనంతరం రోడ్డెక్కి హల్ చల్ చేసిన స్వీపింగ్ మిషన్

## మున్సిపల్ చైర్పర్సన్ అభినందిస్తున్న పట్టణ ప్రజలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు చొరవతో, గత కొంతకాలంగా మరమ్మతులకు గురై నిలిచిపోయిన స్వీపింగ్ మిషన్ (రోడ్లను శుభ్రపరిచే యంత్రం) పునరుద్ధరించబడింది. సోమవారం ఈ యంత్రం ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులను శుభ్రపరిచే ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు.గతంలో సాంకేతిక కారణాలతో ఆగిపోయిన స్వీపింగ్ మిషన్‌కు చైర్పర్సన్ ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మతులు చేయించారు.సోమవారం ఉదయం ప్రధాన రహదారిపై పేరుకుపోయిన ధూళి, చెత్తను ఈ యంత్రం ద్వారా వేగంగా తొలగించారు.స్వీపింగ్ మిషన్ అందుబాటులోకి రావడం వల్ల పారిశుధ్య పనులు మరింత వేగవంతంగా మరియు నాణ్యంగా జరుగుతాయని చైర్పర్సన్ అభిప్రాయపడ్డారు.పట్టణ సుందరీకరణే మా లక్ష్యం. అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకుని దేవరకొండను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు లతోపాటు మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ గౌడ్, గుత్తే జవాన్లు మరియు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# వార్డులో సిసి రోడ్ల పనులు పరిశీలన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని కట్టెలమిల్లు నుండి వేదా రెస్టారెంట్ వరకు నిర్మించబడుతున్న సీసీ రోడ్ పనులను 5వ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య పరిశీలించారు.ఈ సందర్భంగా పనులను నాణ్యంగా మరియు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం ఈ పనుల ప్రధాన ఉద్దేశ్యం.



# నీటి సమస్య పరిష్కరించాలని కోరిన కౌన్సిలర్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని బంజారా కాలనీలో అనేక గృహాల కు మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని వార్డు కౌన్సిలర్ నేనావత్ సుకన్య సేవ్య నాయక్ కు విన్నవించారు.ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను సోమవారం కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, మున్సిపల్ ఏఈ రాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.




# సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం, సద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని కొనియాడారు. నేటి సమాజంలో చదువు గొప్పతనాన్ని గుర్తించి ప్రజల్లోకి చదువు తీసుకెళ్లాలన్న ఆలోచనతో పాటల, రచనల ద్వారా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. లింగ, బలిజ కమ్యూనిటీ కోసం అవసరమైన భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని, కులాలు, ఉపకులాలు లేవన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అనంతరం అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన




చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, , మున్సిపల్ కౌన్సిలర్లు, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు, బిసి వెల్ఫేర్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య మసన చెన్నప్ప రచించిన వేద స్వరాలు సుస్వరాలు గ్రంథాల ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో వేద స్వరాలకు గొప్ప అర్థం పరమార్థం ఉంటుందని ఎడిటర్ డెక్కన్ ల్యాండ్ మాసపత్రిక చైర్మన్ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ మణికొండ వేద కుమార్ అన్నారు. ప్రమీలా శక్తి పీఠం ఆధ్వర్యంలో ఆచార్య మసన చిన్నప్ప రచించిన వేద స్వరాలు, సుస్వారాలు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాష నిలయం సుల్తాన్ బజార్ జరిగిన కార్యక్రమంలో రచయిత ఆచార్య మసన చెన్నప్ప వేద కుమార్ మణికొండ లయన్ ధనంజయ లకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ చెన్నప్ప 65 పుస్తకాలను రచించి విడుదల చేశారని తెలిపారు. ఈ పుస్తకాలను సామాజిక వ్యక్తులైనటువంటి మణికొండ వేద కుమార్ లయన్ ధనంజయలకు అందించడం పట్ల పుస్తకం యొక్క సార్ధకత చేకూరిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నరసింహారావు వేదసింధు దత్తాత్రేయ శర్మ రావూరి వనజ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు, కూరగాయల పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట**

అక్షయ తృతీయ పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్య నిరుపేదలకు సుమారు 5 వేల రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం , ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా శ్రీ వాసవి సేవా సమితి స్థాపించి నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుండి వేసవి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల వరకు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం గురూజీ చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో 15 రోజులపాటు యోగా శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా శ్రీ వాసవి సేవాసమితి పనిచేస్తుందని, భాగస్వామ్యం కావాలని అనుకునే ఆర్యవైశ్యులు శ్రీ వాసవి సేవా సమితి లో సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చు అని తెలిపారు. వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి ఏర్పాటు చేసిన శ్రీ వాసవి సేవా సమితి గత తొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, కుంచ మర్రి రాజశేఖర్ సహాయ కార్యదర్శి బచ్చు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు వందనపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 20**

మునగాల:మండలతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర రూపశిల్పి విసనరీ లీడర్, తెలుగుదేశం పార్టీ రథసారథి తెలుగు ప్రజల భవిష్యత్తు ప్రదాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీకార్యాలయంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు,ఈసందర్భంగామండలతెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు నాదెళ్ల గోపాల్ రావు, మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని తెలుగు ప్రజలకు తన చివరి శ్వాస వరకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు ఆయనకు ఇవ్వాలని ఆయన కలలుగన్న స్వర్ణాంధ్ర ప్రదేశ్ సా కారమయ్యేంతవరకు మనకు భగవంతుడు తోడుగా నిలవాలని ఆయన ఆశయ సాధన లో చివరి వరకు ఆయనతో నడిచే అవకాశం మాకు కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు ఆయన మార్గదర్శకత్వం యువ నాయకుడు శ్రీ నారా లోకేష్, సారధ్యంలో పార్టీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లోకేష్ గారి ఉన్నతికి బాబు గారి ఆశీస్సులు మెండుగా ఉండాలని తండ్రి కొడుకులు వారికున్న అపార అనుభవంతో రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు మరింత మంచి చేసేందుకు వారికి సంపూర్ణ ఆయుష్షుని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా మని తెలియజేశారు.ఈకార్యక్రమంలో శ్రీ పూర్ణ శంకర్, బరాకత్ గూడెం గ్రామసర్పంచ్ చల్లా గురవయ్య, జిల్లాపార్టీ నాయకులు శ్రీ కృష్ణారెడ్డి, గాడిపర్తి మోహన్ రావు, మామిడి గురునాథం, శ్రీ వేట అశోక్, శ్రీ సైదులు, దేవినేని రాఘవేంద్రరావు,చలసాని మాధవరావు, కాశయ్య, మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.




# సీతానగరం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి నాసిరకం పనులు చేపట్టడం లేదు

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణ పనులు సాగుతున్నాయి. పంచాయతీరాజ్ ఏఈ వసంత

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 20**

మునగాల:మండలపరిధిలోని సీతానగరం గ్రామంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి నాసిరకం పనులు చేపట్టలేదని ప్రభుత్వ నిబంధనలు మరియు పంచాయతీ రాజ్ నియమ నిబంధనలకు అనుగుణంగా సీసీ రోడ్డు నిర్మాణంలో ఇసుక, కంకర, డస్ట్, సిమెంట్ సమపాలలో కలుపుతూ నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయని పంచాయతీరాజ్ ఏఈ వసంత తెలిపారు, సీతానగరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు అధికార పార్టీకి చెందిన స్థానిక సర్పంచ్ కాంట్రాక్టర్ అవతారం ఎత్తి నాసిరకంగా పనులు నిర్వహిస్తున్నాడని ఆ గ్రామ ఉపసర్పంచ్ ఎల్లయ్య మీడియా సాక్షిగాచేసిన ఆరోపణలపై ఆమె సీతానగరం గ్రామంలో నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు,రోడ్డు నిర్మాణం కోసం వాడుతున్న ఇసుక కంకర సిమెంట్ డస్ట్ తదితర ముడి పదార్థాలను ఆమె పరిశీలించి పంచాయతీరాజ్ నియమ నిబంధనల ప్రకారమే గ్రామంలో నిర్మాణ పనులు సాగుతున్నాయన్నారు ప్రభుత్వ నియమ నిబంధనని అతిక్రమించి నిర్మాణ పనులు నిర్వహిస్తే తాను కఠినంగా వ్యవహరిస్తారని అలాంటి వారిని ఉపేక్షించబోమని ఆమె ఈ సందర్భంగా తెలిపారు,

# స్కేటింగ్ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ





**నీలగిరి వార్త, ఏప్రిల్ 20 సోమవారం**

మేడ్చల్ జిల్లా,పోచారం పరిధిలోని అన్నోజిగూడ సంస్కృతి టౌన్షిప్ లో స్కేటింగ్ ట్రాక్ నిర్మాణానికి పిసిసి వైస్ ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ టౌన్‌షిప్ కమిటీ సభ్యుల సమక్షంలో సోమవారం భూమి పూజ చేశారు వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు తమ జీవితకాల సంపాదనతో ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేశారని, వారి ఆస్తుల విలువ పెరగాలన్నా.. కుటుంబాలకు రక్షణ ఉండాలన్నా పూర్తిస్థాయి గేటెడ్ కమ్యూనిటీ సౌకర్యాలు అవసరమని హెచ్ఎండిఏ మరియు హౌసింగ్ బోర్డు అధికారులతో సంప్రదింపులు జరిపి, టౌన్షిప్ ను అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,అన్నారు ఈ కార్యక్రమంలో పోచారం కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సత్య నారాయణ సెక్రెటరీ ఇందిరా ప్రియ దర్శిని మాజీ అధ్యక్షులు బద్దం వెంకట్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కోదాడలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 20**

మునగాల:తెలుగుదేశంపార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ఐటీ రంగానికి చంద్రబాబు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కొల్లు నర్సయ్య, గుళ్ళపల్లి సురేష్, కొత్త బ్రహ్మయ్య, కోదాటి గురవయ్య, పిట్టల శోభన్ బాబు,ఏటుకూరు సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, కొత్త నరేష్ రెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు,హరినాథ్, బండారు అనిల్,అమర్నాథ్, కనగాలవీరబాబు,కనగాల రవి, బత్తిన రవీందర్, థామస్, శివ, జవ్వజి, నరేష్, ప్రవీణ్, మురళి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ, చలివేంద్రం ప్రారంభం






## ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, ఉద్యోగులకు ఉపశమనం కలిగించే సేవా కార్యక్రమాలు

**కరీంనగర్ ఏప్రిల్ 20నీలగిరి వార్త,**

కరీంనగర్ జిల్లా తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించబడింది. ఇదే సందర్భంగా జిల్లా రెవెన్యూ సంఘం తరపున స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ రెండు కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐఏఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఎండల తీవ్రత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు. చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీ వంటి చర్యలు వారికి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఉద్యోగులకు కూడా ఈ చలివేంద్రం ఉపయోగకరమని చెప్పారు. సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహించిన సంఘ నాయకులను అభినందించారు.ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి సందర్భంగా ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి కలెక్టర్ చేత ప్రారంభింపజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, ఆర్డీవో కే. మహేశ్వరరావు, ఏవో గడ్డం సుధాకర్, తహసీల్దార్లు నరేందర్, రాజేష్, రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శి విజయకుమార్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు శారద, సబిత, సునీత, హరిప్రియ, సూర్య, పెన్షన్ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, జిల్లా నాయకులు గోవిందపతి శ్రీనివాస్, కొండయ్య, శంషుద్దీన్, కమలాకర్, కరుణాకర్ తదితర సంఘ నాయకులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# దీక్ష ఇఎన్ టి, స్కిన్ కేర్, డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సూర్యాపేట పట్టణంలోని విద్యా నగర్ లో సోమవారం దీక్ష హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు జేర్పుల రమేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సూర్యాపేటలో వైద్య సేవ అందిస్తున్న వారి ఆధ్వర్యంలో దీక్ష ఇఎన్ టి, స్కిన్ కేర్, డెంటల్ హాస్పిటల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎన్ టి వైద్యులు డాక్టర్ శిల్ప, స్కిన్ కేర్ డాక్టర్ నాగు, డెంటల్ వైద్యులు డాక్టర్ విశాల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి







## -మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్

## -శ్రీనిధి ని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త,ఏప్రిల్ 20:**

జర్నలిస్టుల పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో 975 అ దంపతుల కుమార్తె పెండ్యాల శ్రీనిధి ని ప్రెస్ క్లబ్ మంథని సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించి శ్రీనిధి ని అభినందించి శాలు వాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు అంకరి కుమార్, పోతరాజు సమ్మయ్య లు మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటు ందని, ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్య త్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జర్నలి స్టుల పిల్లలకు సూచించారు. మార్కులు కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపు చ్చుకోవాల న్నారు. లు ప్రముఖ పాత్ర పోషించారని వారిని కూడా అభినందిస్తున్నామన్నారు. శ్రీనిధి ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని అలవరచుకోని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు టెన్షన్ నుండి రిలీఫ్ అయి సరదాగా గడిపారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందించారు. అందరూ కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, ఒజ్జల శ్రీనివాస్, బాసాని సాగర్, కేసారపు రవి లతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**ఏప్రిల్ 20, 2026-నిర్మల్:- నీలగిరి వార్త,**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే ̈ తి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే-2026 కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు ,ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మయూరి నగర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో ఉన్న హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రాంగణంలో శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ చిన్నారులతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,కృష్ణ ముదిరాజ్ ,మన్నేపల్లి సాంబశివ రావు,మోహన్ రెడ్డి,తిరుపతి,ప్రభాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,రాంచందర్,రవి,రెహమాన్,శివ,విష్ణు,శివ కుమార్,వాసు,శంకర్ రావు,మహిళల నాయకులు సంగీత గౌడ్,శ్రీదేవి,అనిత,శశిరేఖ,శ్రీజరెడ్డి తదితరులు పాల్గొన్నారు..




# వాహనాల వేలం

**హయత్నగర్ నీలగిరి వార్త( ఏప్రిల్ 20) :**

హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులో పట్టుబడిన 12 వాహనాలకు మంగళవారం వేలం నిర్వహించనున్నట్లు హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.ధన్వంత్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8712658743 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# ఎక్ మామిడి గ్రామ ప్రజలకు మహాత్మ శ్రీ బసవేశ్వర వీర శైవ లింగాయత్ 893 వ జయంతి శుభాకాంక్షలు

ఎక్ మామిడి గ్రామ. బలిజ సంఘం అధ్యక్షులు. పత్తి రాజు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**



మహాత్మ శ్రీ బసవేశ్వర 893 వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగిందని తెలిపారు. పత్తి రాజు మాట్లాడుతూ. కుల వ్యవస్థను వర్ణబేదాలను లింగ వివక్షతను రూపుమాపడానికి కృషిచేసిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు కులం లేదు మతం లేదు అందరం సమానమే అని నినాదాలు ఇచ్చిన వ్యక్తి బసవేశ్వరుడు మనుషులందరూ ఒక్కటే కులాలు లేవు ఉప కులాలు లేవు అని చాటాడు బసవేశ్వర ఆధ్వర్యంలో అణాలే కులాంతర వివాహాలు జరిగాయి కులం పేరుతో విడిపోకుండా అందరూ కలిసి జీవించే విధంగా హైదవ మతాన్ని సంస్కరించారు బసవేశ్వరుడు కులరహిత సమాజం కోసం దశాబ్దాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి అని బసవేశ్వర మహారాజు ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిని తెలిపారు.

# బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఘనంగా 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' ఘనంగా ప్రారంభం


**వనస్థలిపురం నీలగిరి వార్త (ఏప్రిల్ 20):**

బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీలో మేనేజింగ్ డైరెక్టర్ దొండేటి పార్థు రెడ్డి ,మంచిరెడ్డి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'రీలైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాలు నాయక్, కుందూరు జయవీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ఆసుపత్రిలోని అత్యాధునిక ఫిజియోథెరపీ యూనిట్, గైట్ ట్రైనింగ్ సిస్టమ్స్ మరియు న్యూరో కేర్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. పక్షవాతం, వెన్నెముక గాయాలు మరియు మెదడు సంబంధిత సమస్యలతో బాధపడే వారు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి ఇలాంటి ప్రత్యేక పునరావాస కేంద్రాల అవసరం ఎంతో ఉందన్నారు. అత్యాధునిక టెక్నాలజీని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడే రోగులు శారీరక ఇబ్బందులతో పాటు మానసిక వేదనకు గురవుతుంటారు. కేవలం మందులతోనే కాకుండా, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ మరియు ఆక్యుపేషనల్ థెరపీ వంటి సమగ్ర చికిత్సల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఎవరిపై ఆధారపడకుండా వారి పనులు వారు చేసుకునేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అనుభవజ్ఞులైన నిపుణుల పర్యవేక్షణలో 24 గంటల నర్సింగ్ సదుపాయంతో పాటు హోమ్ కేర్ సేవలను కూడా అందిస్తున్నాం" అని తెలిపారు.ఈ సెంటర్‌లో పక్షవాతం (స్ట్రోక్), పార్కిన్సన్స్, మరియు వెన్నెముక గాయాల బాధితులకు తక్కువ కాలంలోనే కోలుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్స అందించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య నిపుణులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# అనంతగిరి ఏకో అర్బన్ పార్క్ ను ప్రారంభించిన







తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రూ. 2.50 కోట్లతో నూతనంగా అభివృద్ధి చేసిన అనంతగిరి ఏకో అర్బన్ పార్కును ఈరోజు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు. గడ్డం ప్రసాద్ కుమార్.పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, పి సీ సీ యఫ్ డాక్టర్ సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సునీత భగవత్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, టూరిజం వింగ్ డైరెక్టర్ రంజిత్ నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పర్యాటకులు .ఈసందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ..

అనంతగిరి అటవీప్రాంతాన్ని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి తగిన తీసుకుంటున్నాం. తెలంగాణ కశ్మీర్ అనంతగిరి, అందమైన ప్రదేశం. పర్యావరణానికి హాని కలగకుండా అన్ని వసతులతో ఏకో టూరిజంగా అభివృద్ధి చేస్తున్నాంపర్యాటకులకు మంచి అనుభూతి కలిగే విదంగా వాచ్ టవర్లను, ఇతర వసతులను ఏర్పాటు చేయడం జరిగింది.అనంతగిరిలో పర్యాటక రంగం అభివృద్ధితో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కలుగుతుంది

# మహాత్మ శ్రీ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా





బసవ భవన్ లో విగ్రహానికి పూలమాలలు వేసిన

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు. గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మహాత్మ శ్రీ బసవేశ్వర 893 వ జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ మున్సిపల్ పరిధి ఎన్నెపల్లి లోని బసవ భవన్ లో విగ్రహానికి పూలమాలలు వేసి, జయంతోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వీరశైవ సమాజ ప్రతినిధులు.. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... శ్రీ మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులకు నా శుభాకాంక్షలు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడు. మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయి. కులాల పేరుతో విడిపోకుండా అందరు కలిసి జీవించే విదంగా హైందవ మతాన్ని సంస్కరించారు బసవేశ్వరుడు. కుల రహిత సమాజం కోసం శతాబ్ధాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీ బసవేశ్వర మహారాజ్ బసవేశ్వరుని బోధనలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను సమాన దృష్టితో చూస్తుంది. బసవేశ్వర మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతున్నది. కుల, మతాలకు అతీతంగా అందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.

మనమందరం బసవేశ్వర మహారాజ్ బోధనలను ఆదర్శంగా తీసుకోని అందరూ వాటిని నిజ జీవితంలో ఆచరించాలి. అప్పుడే సమాజంలో అందరూ సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవిస్తారు. బసవ భవనం పూర్తికి నావంతు సహకారాన్ని అందిస్తాను.

# భారీ ఎండాకాలం కారణంగా గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

లింగంపల్లి 2. వార్డ్ మెంబర్ గౌండ్ల గౌతమి శంకర్ గౌడ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



లింగంపల్లి రెండో వార్డ్ మెంబర్ గౌండ్ల గౌతమి శంకర్ గౌడ్ మాట్లాడుతూ. ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్ వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలని రోజుకు మూడు లేదా నాలుగు లీటర్ల నీరు కొబ్బరి నీళ్లు మజ్జిగ నిమ్మరసం తాటి ముంజలు వంటివి ఎక్కువ తీసుకోవాలని మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు ఎండలు తిరగడం తగ్గించాలని వదులుగా ఉండే కాటన్ దుస్తులు గొడుగులు టోపీ సన్ గ్లాస్ వాడడం మంచిది అని అన్నారు. ఎండాకాలంలో పాటించవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు నీరు ఎక్కువగా తాగాలి దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒకసారి తాగాలి మట్టి కుండలో నీరు తాగడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది ఆహారపు అలవాట్లు కారంగా నూనెలో చేసిన పదార్థాలను తగ్గించి సులభంగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను తీసుకోవాలని పుచ్చకాయ కీరదోస నారింజ వంటి నీటి శాతం ఎక్కువ ఉండే పనులు తినాలి అదేవిధంగా దుస్తులు ప్రయాణం తేలికపాటి లేత రంగు కాటన్ దుస్తులను ధరించి బయటకు వెళ్లేటప్పుడు గొడుగు టోపీ సెండ్ గ్లాసెస్ తప్పనిసరిగా వాడాలి అలాగే కూలింగ్ గ్లాసెస్ లేదా ఫుల్ స్లీవ్స్ వాడిన వల్ల చర్మంపై ఎండ ప్రభావం తగ్గుతుంది. దానితోపాటు వడదెబ్బ నివారణకు ఎండలో ఎక్కువ సమయం ఉండకూడదు ముఖ్యంగా ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బయట పనులు తగ్గించాలి సంరక్షణకు చెమటకాయలు రాకుండా ఉండడానికి తరచూ చల్లని నీటితో స్నానం చేయాలి చర్మం పులి మయిశ్చరైజేషన్ వాడాలి కూల్ డ్రింక్స్ వద్దు ఐస్ క్రీమ్ చేసిన కూల్ డ్రింక్ సోడాలు కాకుండా సహజమైన పనుల రసాలు మజ్జిగ కొబ్బరి నీళ్లు తాగడం మంచిది. పిల్లలు వృద్దులు అనారోగ్య పట్ల ప్రత్యేక శుద్ధ వహించాలి తగినంత నీరు తాగేలా చూడాలని వార్డ్ మెంబర్. గౌండ్ల గౌతమి శంకర్ గౌడ్. తెలియజేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వాం**

అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన రాజమ్మ 69/ఈ సర్వే నెంబర్లు గల 26 గంటల భూమి ఉందని, తన భూమిని తప్పుడు కాగితాలతో అమ్మినట్లు కాగితాలు చూపిం చి పట్టా రు అయింద ని, ఇంటి నిర్మాణానికి 10 నుంచి 12 లక్షలు ఖర్చు అవు తుందని, అదనంగా డబ్బు లు పెట్టే కట్టుకుని స్తోమత తనకు లేదని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపా యలతో రేకుల షెడ్డు నిర్మా ణం కోసం వెసులుబాటు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసర మైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానా బాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మదన్ మోహన్ తనకు ఆరు సంవ త్సరాల క్రితం రైలు ప్రమాదం లో ఒక కాలు పోయిందని, తనకు ఇంతవరకు దివ్యాం గుల పెన్షన్ మంజూరు కాలేదని, తనకు దివ్యంగుల పెన్షన్, అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారి క రాస్తూ అవసరమైన చర్య లు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బేడ బుడగ జంగం నాయకులు

## తమకు ఎస్సీ ఏ వన్ కులం సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా వారు కోరడం జరిగింది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అడిషనల్ కలెక్టర్ విక్టర్ కి కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కుల సభ్యులు నాయకులు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ని తమకు రాజ ఋా1 కులం సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా వారు కోరడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ స్పందించి డిఎల్.ఎస్. కమిటీ ద్వారా 9.10.2025 నాడు ఎంక్వయిరీ చేపట్టి పూర్తి రిపోర్టును హైదరాబాద్ కమిషనర్ కి పంపించడం జరిగింది చెప్పారు. వృత్తిపరంగా బేడ బుడగ జంగాలని చెప్పి ఎంక్వయిరీలో తేల్చి హైదరాబాద్ కమిషనర్ కి పంపించామని ఎక్స్పర్ట్ టీం కావాలని అడగగా ఎలాంటి ఎక్స్పర్ట్ టీం అవసరం లేదు ఉన్నటువంటి ఆధారాలను బట్టి,చేసే వృత్తిని బట్టి రాజ ఋా1 కులం సర్టిఫికెట్ బేడ ని కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు బుడగజంగాలకు ఇవ్వాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు అడిషనల్ కలెక్టర్ వివరించారు అని సంఘ సభ్యులు తెలియజేశారు. ఈ ఆధారంగానే సోమవారం రోజున అడిషనల్ కలెక్టర్ విక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ఎమ్మార్వో తో కూడా బేడ బుడగ జంగాలకు ఎస్సీ ఋా 1 కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని చెప్పినట్లు వివరించారు. చుక్కాపూర్ గ్రామ సంఘ సభ్యులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు తెలిపారు ఎమ్మార్వోలు తక్షణమే స్పందించి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత కులం సర్టిఫికెట్లు బేడ బుడగ జంగాలకు రాజ ఋా1 సర్టిఫికెట్లు జారీ చేయాలని సభ్యులు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండపల్లి సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంకుపోచయ్య, చుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు కళ్ళెం లక్ష్మీపతి, నూనె రవి, గిరి,వెంకటి, బాలయ్య , రవి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



# సర్వేయర్ నిర్లక్ష్య ధోరణి

## పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారుల నుండి స్పందన కరువు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మా యొక్క 841/ 23 గల సర్వే నెంబర్లో 2ఎకరాల 37 గుంటల భూమిలో సర్వే చేయమని నాలుగు సార్లు జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని భవాని పేట గ్రామానికి రైతు గంగని చిన్న నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని భవానిపేట గ్రామ శివారులో సర్వేనెంబర్ 841/23లో 2 ఎకరాల 37 గుంటల భూమి ఉందని , సర్వే చేయాలని పాల్వంచ మీసేవ కేంద్రాల్లో రెండు సార్లు చలాన్ కూడా కట్టడం జరిగిందని, పాల్వంచ సర్వేయర్ మా యొక్క భూమిలో ఇప్పటివరకు సర్వే చేయడం లేదని ఈ విషయం పైన జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో నాలుగు సార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ సోమవారం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా సర్వేయర్ ను పిలిపించి రెండు రోజులలో మాభూమిలో సర్వే చేయాలని చెప్పడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మా భూమిలో సర్వే చేయించి నాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను అన్నారు. ఈసారికైనా ఆ భూమి సర్వే అవుతుందా లేదా వేసి చూడాల్సిందే.



# శ్రీశ్రీశ్రీ మడలేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం

## పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మడలేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ వీధియ శ్రీమండలేశ్వర స్వామి దేవాలయ మాత్తడి, సోమవారం రోజున ఉదయం అష్టతర కళాశాలతో శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణము ఓడి బియ్యం కార్యక్రమం, అనంతరం అన్న ప్రసాదం జరిగింది, పట్టణ పుర వీధుల గుండా శోభాయాత్రగా వచ్చి సీతాలమ్మ ఈదమ్మ ఎల్లమ్మ బోనం సమర్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రజక సంఘం అధ్యక్షులు, నర్సల్లా మహేష్, ఉపాధ్యక్షులు, రాచకొండ నరేష్, కార్యదర్శి, అంకరాజు సంపత్, ఇస్త్రీ మహేష్,రాజు, అశోక్, కృష్ణ,దేవరాజ్ ఉన్నారు.



# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కేజీబీవీలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు





# ప్రజల సమస్యపై చైర్మన్ సత్వర స్పందన..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు చొరవతో వెలిగిన సెంటర్ లైట్లు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో యుద్ధప్రాతిపదికన వీధి దీపాల పునరుద్ధరణ.. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులువేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై నెలకొన్న చీకట్లు తొలగిపోయాయి. పోలీస్ స్టేషన్ నుండి చెక్కపల్లి రోడ్డు వరకు ఉన్న సెంటర్ లైట్లు వెలగకపోవడంతో వాహనదారులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సానుకూలంగా స్పందించారు. సమస్యను విన్న వెంటనే యుద్ధప్రాతిపదికన స్పందించి, సిబ్బంది తో మరమ్మతులు చేయించి సెంటర్ లైట్లను పునరుద్ధరించారు. లైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణించడం ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ఎలక్ట్రికల్ సిబ్బందికి అదేశించారు. చైర్మన్ ఆదేశాలతో సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి లైట్లను పునరుద్ధరించడంతో ఆ ప్రాంతమంతా వెలుగులతో నిండిపోయింది. తమ సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు, వాహనదారులు చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో ఎక్కడైనా వీధి దీపాల సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకురావాలని, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చైర్మన్ పుల్కం రాజు తెలిపారు.



# రేకుర్తి హిందూ సమ్మేళనంలో అలరించిన చిన్నారుల నాట్యప్రదర్శన.

**కరీంనగర్ : నీలగిరి వార్త :**

నగరంలోని రేకుర్తి సాయి మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించాయి. ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి వద్ద కూచిపూడి నృత్య సాధన చేస్తున్న చిన్నారులు సుహానీ, హియస్వి, శరణ్య,శృతి, దేవణ్షి, మయూఖ, స్ఫూర్తి, విఙ్ఞ లు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి, చిన్నారులను అభినందించారు.







# డ్రంక్ ఉ డ్రైవ్ తనిఖీలు। ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

## క్షణికానందం కోసం కుటుంబాలను రోడ్డున పడేయకండి

### మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే: జిల్లాలో 80 మందిపై కోర్ట్ శిక్షలు, 1.22 లక్షల జరిమానా

### జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ ఉ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 80 కేసులు నమోదు చేయబడినవి. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఈ తనిఖీలు కఠినంగా నిర్వహించబడ్డాయి. డ్రంక్ ఉ డ్రైవ్‌కు పాల్పడిన వారిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు ద్వారా మొత్తం ?1,22,400/- జరిమానా విధించబడింది. అలాగే 6 మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించబడింది.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. ప్రజల్లో అవగాహన పెంచడం, బాధ్యతారాహిత్యపు డ్రైవింగ్‌ను నియంత్రించడం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ నిర్ణయ సామర్థ్యం తగ్గి, తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, అది ప్రాణాంతక నిర్ణయం, ఒక్కరి నిర్లక్ష్యం, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది" అని స్పష్టం చేశారు. అలాగే, "మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది. మీరే వారి బలం. క్షణికానందం కోసం మద్యం సేవించి వారి జీవితాలను చీకటిలోకి నెట్టకండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రంక్ ఉ డ్రైవ్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లాలో తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# మానాల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ బుర్ర శంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం లోని మానాల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మానలా ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మనిషి జీవితంలో మొదటి 1000 రోజులు ప్రాముఖ్యత మరియు మెదడు యొక్క అభివృద్ధి, మానవుని జీవితంలో ఐదు అభివృద్ధిల యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా గర్భవతులకు శ్రీమంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్ గ్రామ కార్యదర్శి బడుగు బాబు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మరియు అంగన్వాడీ టీచర్స్ అంజలి దేవి మరియు శారద తల్లులు హాజరైనారు.





# అనాథాశ్రమంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా.

బోధన్, ఏప్రిల్ 20, నీలగిరి వార్త ప్రతినిధి.

మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో ఉన్నవృద్ధుల అనాథాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ అధ్యక్షుడు ఎం. బాలగంగాధర్ రావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథ వృద్ధులతో కలిసి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆదర్శ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిందని పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పావులూరి వెంకటేశ్వరరావు, విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు సచిన్ పటేల్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రావెళ్ళ శ్రీనివాస్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, పట్టణ కోశాధికారి పావులూరి, సుబ్బారావు, పట్టణ కార్యదర్శి వడ్లమూరి, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. అనాథాశ్రమం సూపర్వైజర్ శారద, ఈ కార్యక్రమంలో వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి నాయకులు కోనేరు వారి ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం.

కోటగిరి ,ఏప్రిల్ 20, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో వార్డు మెంబర్ బీజేపీ బూత్ అధ్యక్షుడు మల్లెపూల నాగరాజు గారి తండ్రి మల్లెపూల విఠల్ గారు (68 ) అకాల మరణం చెందడం జరిగింది, విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు కోనేరు శశాంక్ వెళ్ళి పరామర్శించి అంత్యక్రియల కోసం 5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఏముల నవీన్ రుద్రూర్ అధ్యక్షులు ఆలపాటి హరి కృష్ణ ,జనరల్ సెక్రటరీ సాయి కుమార్ గౌడ్ ,విష్ణు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...



# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.

కోటగిరి, ఏప్రిల్ 20, నీలగిరి వార్త ప్రతినిధి.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలోచలివేంద్రం ప్రారంభిస్తున్న బాన్సువాడ బిజెపి నాయకులు కోనేరు శశాంక్ జ్ఞాన తెలంగాణ, నిజామాబాద్, కోటగిరి, కోటగిరి మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రం ప్రారంభించారు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎన్నారై కోనేరు శశాంక్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని, ప్రతి సంవత్సరం గత 15 సంవత్సరముల నుండి నిర్విరామంగా స్వచ్ఛందంగా సేవలందించడం అభినందనీయమని శశాంక్ పేర్కొన్నారు, మల్లారెడ్డి శ్వేత శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమార్తె చిరంజీవి చందన , వివేకానంద పాఠశాల వారి సౌజన్యంతో మజ్జిగ , చల్లటి మంచినీరు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు శివ ,శ్రీనివాస్. తెలిపారు.






# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు




**లిమైనార్టీ గురుకుల కళాశాలను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...**

**మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పడిశెట్టి సంపత్...**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2026 విద్య సంవత్సరానికి సంబందించిన ప్రథమ , ద్వీతీయ సంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మానకొండూర్ బాలుర -1 ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఎంపీసీ / బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలలో ద్వీతీయ సంవత్సరంలో ఎన్.రాజకుమార్ స్వామి 948 /1000 , అంజన్న 900 /1000 ఎం.రాహుల్ 916 /1000 , శ్రీనాథ్ రెడ్డి 913 /1000 అలాగే ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447 /470 , మొహమ్మద్ సమీర్ 445 /470 , షేర్ ఖాన్ 431 /440 , పి.రోహిత్ 431 /440 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మనోజ్ 460 /500 , ఎండీ. రెహాన్ 446 /500 , రాజేష్ 442 /500 , ఎం.సాగర్ 433 /500 ద్వీతీయ సంవత్సరంలో ఎండీ. అష్రాఫ్ 866 /1000 , సి.హెచ్ చందు 857 /1000 , డి.అభిషేక్ 828 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. అదేవిధంగా బాలికల కళాశాలల్లో కరీంనగర్ గర్ల్స్ -2 ఎంపీసీ / బైపీసీ విభాగంలో ద్వీతీయ సంవత్సరంలో తబస్సుమ్ లారా 988 /1000 ,అఫ్రీన్ ఫాతిమా 982 /1000, సాజిదా 981 /1000 ఆలాగే 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సంఖ్య




గణనీయంగా ఉన్నారని ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459 /470 , మెహరోజ్ తంకీన్ 458 /470 , షైక్ సుహానా 450 /470 లతో 400 పైగా మార్కులు సాధించిన వారు 30 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎన్. సరిత ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో చొప్పదండి బాలికల కళాశాలలో ద్వీతీయ సంవత్సరంలో జాస్మిన్ 965 /1000 , మౌనిక 959 /1000 , పావని 957 /1000 , శీరీన్ 950 /1000 , రుత్విక 933 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జి.వారుణీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి , ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్య విధానం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మైనారిటీ గురుకులాల కోఆర్డినేటర్ రమేష్ లాల్ హత్కర్, విజిలెన్సు అధికారులు ఎం.డి . అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ , అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.డి మీరాజ్, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనారిటీ గురుకులాల సొసైటీ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ బి. షఫీఉల్లా , డి.ఐ .ఓ సుభాన్ లకు ప్రిన్సిపాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని ఇట్టి అవకాశాన్ని మైనారిటీలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7995057932 కు సంప్రదించాలని కోరారు.

# మాతృభూమి సేవ, సమాజ సేవ కోసం వందేళ్లు గా ఆర్ఎస్ఎస్.

**ధర్మ, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ , దేశ హితం కోసం ఆర్ఎస్ఎస్ , అనుబంధ విభాగాలు నిరంతరం పనిచేస్తున్నాయి..**

**ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జి...**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

మాతృభూమి సేవ కోసం, సమాజ సేవ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముక్ సామల కిరణ్ జి అన్నారు. తిమ్మాపూర్ ఉపమండలం శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య వక్తక హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా దేశాహితం కోసం, హిందూ ధర్మ , సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగాలు సైతం అదే లక్ష్యంతో ఆయా రంగాలలో రాణిస్తున్నాయన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతు న్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ ఆచరణ , పౌర బాధ్యత నియమాలు అనే ఐదు అంశాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం హిందూ సమ్మేళనాలు హిందూ సమాజం ఐక్యతతో కొనసాగాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రధానంగాసమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రాంత సేవికా సమితి శారీరక్ ప్రముక్ లెక్కల రమాదేవి , జిట్స్ వేద పాఠశాల ప్రధాన చార్యులు కళకుట్ల వరప్రసాద్ ఆచార్యులు మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఆడపిల్లలను లవ్ జిహాద్ భారీ నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు మార్గాలను అనుసరించకుండా, సన్మార్గం పైపు పయనించడానికి ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితాన్ని అలవర్చుకోవాలని, ధార్మిక, ఆధ్యాత్మిక మార్గాల వైపు మనసును మళ్లించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ధర్మాన్ని రక్షించినప్పుడే ఆ ధర్మం కూడా మనల్ని రక్షిస్తుందని తెలిపారు.

శ్రీ అనంత పద్మనాభ స్వామి హిందూసమ్మేళనం కమిటీ బాధ్యులు , ఆర్ఎస్ఎస్ పెద్దలు కిషన్ జి, సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పూల్లూరి రామారావు, తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్, తిమ్మాపూర్ ఉప మండల ప్రముఖ్ కన్నం సాయి, తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# వట్టిమల్ల అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ లో భాగంగా పోషన్ పక్వాడ ప్రోగ్రాం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సుప్రవైసర్ గంగ లక్ష్మి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ వెంకటేష్ పాలకవర్గం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ లో భాగంగా పోషన్ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు కార్యక్రమం సూపర్వైజర్ గంగలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. మరియు తల్లిపాల ప్రాముఖ్యత గురించి, పూర్వ ప్రాథమిక విద్య నైపుణ్యాల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం, ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండా వెంకటేష్ ఉప సర్పంచ్ సంపత్ గ్రామపంచాయతీ పాలకవర్గం అంగన్వాడి టీచర్లు చంద్రకళ ఆశ వర్కర్, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కరీంనగర్ రామ్ నగర్ కు చెందిన ఆసాని రాజారాం రెడ్డి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,75,000 రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రారంభమైన ఓపెన్ ఇంటర్ పరీక్షలు: వేములవాడ ప్రభుత్వ పాఠశాల వద్ద అభ్యర్థుల సందడి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో బారులు తీరిన అభ్యర్థులు పకడ్బందీగా ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల సందడి నెలకొంది. పరీక్ష రాసేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అభ్యర్థులు కేంద్రం ముందు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసింది. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గదుల్లో తగిన వసతులు కల్పించడంతో పాటు తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రం లోపలికి హాల్ టికెట్లను పరిశీలించిన తర్వాతే అభ్యర్థులను అనుమతించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.






# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది.

## మానవత్వ వాదిగా,హేతు వాదిగా,అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి మలయశ్రీ.

### సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

సాహిత్య రంగంలో అనేక స్వీయ అనుభవం,కవితా,రచనలపై ఆయనకున్న పట్టుదల ఎంతో శ్లాఘనీయమైనదని,సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రేకుర్తి వాస్తవ్యులు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మలయశ్రీ చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారూ..ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూవామపక్ష,అభ్యుదయ వాదిగా,కవితా రచనల ˘ట్ల ఆసక్తితో అందులో అనేక మెళకువలు నేర్చుకొని,మానవాలి ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లను అవగాహన చేసుకొని,వాటిని అధ్యయనం చేసి ఎన్నో రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించిన రచయిత అని,కులాల,మతాల,మానవత్వానికి సంబంధించిన అంతర్లీన అంశాలపై ఎన్నో ,ఎన్నెన్నో కవితలు,సామెతలు వ్రాసారని,మానవతా వాదిగా దోపిడీ రహిత పరిపాలన కొనసాగాలని,అంతరాలు లేని సమాజం కావాలని కోరుకునే వారని,30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన సామెతలు – హేతువాదం అనే పుస్తకాన్ని నాకు అంకితం చేయడం అత్యంత గొప్ప అవకాశంగా భావిస్తున్నానని,డాక్టర్ మలయశ్రీ కవిగా,రచయితగా,హేతువాదిగా,వామపక్ష అభ్యుదయ వాదిగా నీతి,నిజాయితీగా ఎంతో ఉన్నతమైన విలువలతో కూడా జీవితాన్ని గడిపారని, సాహిత్య రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేందుకు నావంతుగా కృషి చేస్తానని, ఎల్ ఎం డి లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేధో వికలాంగుల పాఠశాలలో మలయశ్రీ రచనలపై ఓ కార్యక్రమం నిర్వహిస్తామని,అలాంటి మహనీయుని జీవిత లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం వారు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు,సిపిఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ ఉన్నారు.



# ఉచిత మజ్జిగ పంపిణీ.

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఎన్జీవోల సంఘం, ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. కరీంనగర్ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ తరపున స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐ ఏ ఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్రం , ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.., ఇటీవలి కాలంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, వారి దాహార్తిని తీర్చడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చల్లని తాగునీరు, మజ్జిగ వంటి పదార్థాల పంపిణీ ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందని ఆమె అన్నారు.అదేవిధంగా ఉద్యోగులు కూడా ఎండల ప్రభావంతో అలసటకు గురవుతున్నారని, చలివేంద్రం ఏర్పాటు చేయడం వారికి కూడా ఎంతో ఉపయుక్తమని తెలిపారు. సమాజ సేవా భావంతో ఈ కార్యక్రమాలను నిర్వహించిన సంఘ నాయకులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ప్రజలు మరియు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ క్లబ్ సెక్రటరీ విజయ్, ఏవో సుధాకర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడిందని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభింప చేయడం జరిగిందని వివరించారు.కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, ఆర్డీవో కే. మహేశ్వరరావు, ఏవో గడ్డం సుధాకర్, తహసీల్దార్లు నరేందర్, రాజేష్, రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శి విజయకుమార్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు శారద, సబిత, సునీత, హరిప్రియ, సూర్య, పెన్షన్ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, జిల్లా నాయకులు గోవిందపతి శ్రీనివాస్, కొండయ్య, శంషుద్దీన్, కమలాకర్, కరుణాకర్ తదితర సంఘ నాయకులు, ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొన్నారు.





# బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా సర్పంచ్ పెంచాల సౌమ్య రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు ఎఎల్ఎంఎస్సి మీటింగు చేయడం జరిగింది. పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో సర్పంచ్ పెంచాల సౌమ్య అంగన్వాడి టీచర్ అంగన్వాడి కేంద్రంలో 3-06 పిల్లలకు ఆట పాటల ద్వారా అభ్యాసం చేయడం గురించి తెలిపారు అంగన్వాడి టీచర్ పుష్పలత ఈ కార్యక్రమంలో ఆయా రాజవ్వ పిల్లలు తల్లిదండ్రులు బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు





# లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం భాగ్యనగర్, న్యూ లేబర్ అడ్డాలో గల హరిహర క్లినిక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ పరీక్షలను , నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందజేశారు. డా. రవికాంత్, ఫిజీషియన్ పర్యవేక్షణలో టెక్నీషియన్ జి. రవికుమార్ ల పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డి. తిరుపతి రెడ్డి, సెక్రటరీ జి. చంద్రశేఖర్, లయన్ ఇ. రమేష్, జిఎల్‌టి కోఆర్డినేటర్ లయన్ ఎం. సత్యనారాయణ రావు పిఆర్‌సి, లయన్ ఎస్. మనోహర చారి పిపి, లయన్ ఎం. మహేందర్ విపి, లయన్ ఎస్. తిరుపతి, లయన్ ఇ. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిత్య అన్న ప్రసాదం సత్రానికి రూ.50,000 విరాళం అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు విరాళాలు సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ సోమాజిగూడ కు చెందిన గన్ కోట రామకృష్ణయ్య విమల దంపతులు నిత్య అన్న ప్రసాదం సత్రం కోసం రూ.50,000 విరాళాన్ని అందజేశారు.ఈ విరాళాన్ని డిఈ రఘునందన్ ద్వారా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ కు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయ అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి కుటుంబానికి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు



# పాజుల్ నగర్ వట్టేంల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సుప్రవైసర్ సరిత ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ షేక్ షాదుల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని పాజుల్ నగర్ పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు గ్రాద్యు యేషన్ వేడుకలు పిల్లలను ప్రైమరీ స్కూలకి సిద్దంగా ఉన్నపిల్లలను చేర్పించడం జరిగింది. మరియు ఎఎల్ఎంఎస్సి మీటింగు చేయడం జరిగింది. పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో మరియు సర్పంచ్ షేక్ షాదుల్ల ఉపసర్పంచ్ షేక్ ఇబ్రాహీం ఆశ సమత అంగన్వాడి టీచర్ యేసుమాణి వట్టేంలా అంగన్వాడి కేంద్రంలో అన్యువెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన టీచర్ మంద జ్యోతి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాలు ఉమా ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





# వచ్చేయేడు స్టార్ హీరోల సందడి


## భారీ బడ్జెట్‌తో వస్తున్న ప్రముఖ హీరోల మూవీస్



తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాదు.. ఇండియన్ సినిమా హిస్టరీలో 2027 సంవత్సరం ఒక మైలురాయిగా నిలవబోతోంది. స్టార్ హీరోలందరూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ సినిమా స్థాయిని పెంచేలా, మునుపెన్నడూ లేని విధంగా ఈ క్రేజీ ప్రాజెక్టులు విడుదల కానున్నాయి. ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ భారీ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కలయికలో రాబోతున్న 'స్పిరిట్' మూవీ 2027 మార్చి 5న విడుదల కానుండగా.. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ విధ్వంసం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' ఏప్రిల్ 7న రిలీజ్ కానుండగా, భారతీయ సినిమాకు హాలీవుడ్ స్థాయిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందనే అంచనాలున్నాయి. ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న డ్రాగన్ కూడా వచ్చే ఏడాదిలోనే రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఈ హై–వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల కానుందని తెలుస్తోంది. ఇక పుష్ప తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'రాకా' కూడా నెక్ట్స్ ఇయర్ ఎండింగ్‌లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. బాక్సాఫీస్ షేక్ అవడం గ్యారెంటీ అనే హైప్ ఉంది. మొత్తంగా.. వచ్చే ఏడాదిలో ఈ నలుగురు హీరోలు వెయ్యి కోట్ల సినిమాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమాలతో తెలుగు సినిమా స్థాయి మరింత పెరగడం ఖాయం.

# యూత్ మూవీకి రిషబ్ శెట్టి ఫిదా

ఇటీవల విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకుంటోంది 'యూత్' మూవీ. ఇప్పటికే దీనిపై ఎంతోమంది సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా.. తాజాగా రిషబ్‌శెట్టి కూడా దీనికి ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. చాలాకాలం తర్వాత, ఒక సినిమా చూస్తున్నంతసేపు నేను నవ్వుతూనే ఉన్నాను. 'యూత్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప బహుమతి 'యూత్'. తెరపై నటీనటులంతా చాలా సహజంగా కనిపించారని రిషబ్ అన్నారు. దర్శకుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన రిషబ్ (ఖీతిబరజీశి ÷ూరఱబిబా).. సినిమా రంగానికి కెన్ కరుణాస్ ఒక గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు.'యూత్' కథేంటంటే..: మధ్యతరగతి కుటుంబానికి చెందిన టీనేజర్ ప్రవీణ్ (కెన్ కరుణాస్). అతడి అల్లరి పనుల వల్ల స్కూల్‌లో ఏ అమ్మాయీ తనవైపు కన్నెత్తి కూడా చూడదు. కానీ, ప్రవీణ్ మాత్రం తన స్కూల్ లైఫ్ పూర్తయ్యేలోపు ప్రేమించాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే గంగవల్లి (అనీషా అనిల్ కుమార్), ప్రేషిక (మీనాక్షి దినేష్), సోనాల్ (ప్రియాన్షీ యాదవ్) తన జీవితంలోకి వస్తారు. మరి ఆ ముగ్గురి వల్ల ప్రవీణ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ప్రేమ, బ్రేకప్, అవమానాలు లాంటి అనుభవాలతో అతడు నేర్చుకున్న జీవిత పాఠమేంటి? ఈ ప్రయాణంలో తన తల్లిదండ్రులు ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరమూడు), సరోజ (దేవదర్శిని) పాత్రలకి ఉన్న ప్రాధాన్యం ఏంటి? వారి కలల్ని హీరో నెరవేర్చాడా? అన్నది మిగిలిన కథ.






# పెద్ద మనసు చాటుకున్న చిరంజీవి

ప్రముఖ నటుడు చిరంజీవి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న తన సిబ్బందిని ఆర్థిక సాయంతో ఆదుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ హార్ట్ సర్జరీ కోసం రూ.10.5 లక్షలు, మాజీ మేనేజర్ నరసయ్య సతీమణి బైపాస్ సర్జరీకి రూ.9.5 లక్షలు అందజేశారు. సాయం చేయడమే కాదు శస్త్ర చికిత్సల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఆ కుటుంబాలకు అండగా నిలిచారు.




# బాబూబూ మోహన్‌కు రేలంగి అవార్డు

హాస్యనటచక్రవర్తి పద్మశ్రీ రేలంగి అవార్డును నటుడు డా.బాబుమోహన్ అందుకున్నారు. 41ఏండ్ల నటజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ అండ్ భారత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, నాగబాల సురేశ్, నటుడు రాంకీ, 30ఇయర్స్ పృథ్వీరాజ్ తదితరులు అతిథులుగా పాల్గొని తెలుగు సినిమాకు బాబుమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు.
బాబుమోహన్ మాట్లాడుతూ 'రేలంగి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ 41ఏండ్ల నట జీవితంలో నన్ను పోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవార్డుల కంటే ప్రజల ఆశీస్సులే గొప్ప దీవెన. ఇక 'పద్మ' అవార్డు వస్తే సంతోషం. రాకపోయినా ఫర్వాలేదు' అని బాబుమోహన్ అన్నారు.

# హోంబలే నుంచి మహావతార్ పరశురామ్

కేజీఎఫ్, కాంతారా, సలార్, మహావతార్ నరసింహ.. ఇలా వరుస బ్లాక్‌బాస్టర్స్‌తో సినిమా స్థాయిని పెంచిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో యానిమేటెడ్ దృశ్యకావ్యం 'మహావతార్ పరశురామ్' రాబోతోంది. పరశురామ జయంతి సందర్భంగా 'మహావతార్' సినీమాటిక్ యూనివర్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని, గ్లింప్స్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గొడ్డలి చేతబట్టి నరమేధాన్ని సృష్టిస్తున్న పరశురాముడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశును(గొడ్డలి), రక్తంతో తడిచి ముద్దయిన యుద్ధభూమిని, దూరంగా భీతితో చూస్తున్న సైన్యాన్ని పోస్టర్‌లో చూపిస్తూ కథపై మరింత ఆసక్తిని పెంచారు మేకర్స్. మహావిష్ణు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్‌గా, గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

# పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇప్పుడు సంయుక్త మీనన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుంది. ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.